JESUS REDEEMS MINISTRIES


# యవ్వనస్తుల ప్రపంచం

ఏప్రిల్ 2025

లోకమును అనుసరించి జీవించినది చాలు,
బంధములకొరకు వేచియుండినది చాలు; ఇక...

# సిలువ నేను





# క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు !





క్రీస్తు స్థిరంగా నిలిచిన శిష్యులు, ఈ నెల యోహాను అపోస్తలుని గురించి ధ్యానించబోవుచున్నాము. ఆయన క్రీస్తుతో పాటే కలిగియున్న దగ్గర సంబంధమువలన తన జీవితములో చివరి వరకు క్రీస్తు కొరకు నిలిచియున్నారు. మా యొక్క ఐక్యత తండ్రితోను ఆయన యొక్క కుమారుడైన యేసు క్రీస్తుతోను ఉన్నది అనే స్థితిలోనే జీవించారు (1 యోహాను 1:3-10).

యేసు క్రీస్తుతో ఆయనకు ఉండిన వ్యక్తిగత ఐక్యత మిక్కిలి అద్భుతమైనది: ప్రియమైన శిష్యుడు అని ఎన్నుకొన్నబడ్డారు, చివరి ప్రభురాత్రి భోజనములో యేసయ్య యొక్క భుజము మీద ఆనుకొనియున్నారు (యోహాను 13:23).

క్రీస్తు సిలువలో కొట్టబడునప్పుడు ఇతనే దగ్గరగా ఉన్నవారు (యోహాను 19:26). నాడు క్రీస్తు పడిన శ్రమలను చూసిన ఆయన ఖచ్చితంగా తన జీవిత కాలములో మరచిపోయియుండేవాడేకాదు. క్రీస్తు యొక్క శ్రమలను గురించి ఎరిగియున్న మనము కూడ క్రీస్తు మీద మనకుండే ప్రేమలో రోజు రోజుకి ఎదుగుటకు కోరెదము.

మనము క్రీస్తు మీద కలిగియున్న ప్రేమ మాత్రమే చివరి వరకు మనలను క్రీస్తు కొరకు నిలిచియుండునట్లు చేయును. మన యొక్క నిర్ణయములకు, మన యొక్క సంకల్పములు ఒకరోజు ఓడిపోవును. యోహాను క్రీస్తు మీద ప్రేమ చూపించి జీవించినందువలన ఆయన ఉండిన చెరశాల ఆయనకు చెరశాలగా తెలియకుండా దేవునితో ఐక్యతపడే ఒక ప్రార్థన గదిగా వర్ధిల్లింది. అందువల్లనే ప్రకటన గ్రంథమును ఆయన ద్వారా దేవుడు వ్రాయుటకు సాధ్యపడినది.

**మనము కూడా క్రీస్తు ప్రేమను గ్రహించి, తన యొక్క జీవితము యొక్క అంతము వరకు ఆయన కొరకు జీవించిన ఈ యోహాను అపోస్తలునివలె మనము జీవించెదము. క్రీస్తు మనమీద కలిగియున్న ప్రేమను ఎక్కువగా ధ్యానించెదము. ఆయనలో ప్రేమకలిగియుండి ఆయన కొరకు స్థిరంగా నిలిచెదము.**



# ప్రధానద్వారము సిలువ!



నాకు ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె)! యేసు క్రీస్తు నామములో నా యొక్క ప్రియమైన ఈస్టర్ శుభాకాంక్షలు!

దేవుని కొరకు రగిలి ప్రకాశించే మీ యొక్క సాక్ష్యములను, పరిచర్య కోరికను తెలుసుకొని దేవునిని స్తుతించుచున్నాను. యవ్వనస్థులు విశ్వాసులు మాత్రమే కాదు, యేసయ్య యొక్క శిష్యునిగా విస్తారమైన కూటముగా లేవవలెను అనేది దేవుని యొక్క కోరిక.

శిష్యుడు అనబడేవాడు తన గురువు (యేసు) వలె, తన కొరకు జీవించకుండా తననే ఇచ్చేవానిగా ఉండేవాడు. నేటి క్రైస్తవ యవ్వనస్థులు యేసయ్యా కొరకు దేనినైన త్యాగము చేసే హృదయము కలిగినవారిగా ఉండవలెను. కొద్ది మంది ప్రభువు కొరకు ధృఢముగా ఉండేవారు, ఆయన కొరకు తమ పాఠశాల, కళాశాల మరియు ఉద్యోగము చేసే స్థలములలో మండి ప్రకాశించే దీపముగా ఉన్నారు.

దాని ద్వారా కళాశాల మరియు పాఠశాలలో చదివే క్రైస్తవ విద్యార్థుల మధ్యలో ఒక ఉజ్జీవము కలుగవలెను. దానికి ప్రతియొక్క క్రైస్తవ విద్యార్థులు సాక్ష్యముగా జీవించవలెను. రక్షణానుభవము కలిగినవారిగా మారవలెను. ఇంకా పరిశుద్ధాత్మని అభిషేకమును తమ పాఠశాల కళాశాలలో అభివృద్ధిచెందవలెను. దేవుని యొక్క ప్రసన్నత, మహిమ నింపబడునప్పుడు, ఒక పెద్ద మార్పు కలుగును. అప్పుడే ప్రతియొక్క పాఠశాల కళాశాల దేవుడు ఎదురు చూచు ఉజ్జీవము రగులుకొని వ్యాపించును.

కాని అనేకులు యేసయ్యా కొరకు జీవించవలెను అనే తలంపులేనివారిగా ఉండుటయే చింతించవలసినదిగా ఉన్నది. సిలువ యొక్క చిహ్నమును మెడలో Dollorగా ధరించుట, సిలువ గుర్తుని తమ శరీరములో చిత్రీకరించుకొనుట క్రైస్తవం అని తలంచుచున్నారు. క్రీస్తుని కలిగిన వారిగా జీవించవలెను అనే తలంపు లేనివారుగా ఉన్నారు.

ప్రతియొక్క క్రైస్తవ యవ్వనస్థుడు, సాక్షిగా జీవించవలెను, రక్షణానుభవము కలిగినవానిగా ఉండవలెను ఇంకా పరిశుద్ధ ఆత్మ అభిషేకమును పొందుకొనినవారిగా పాఠశాల, కళాశాలలో అభివృద్ధి చెందవలను అనే కోరిక కలిగినవారిగా జీవించవలెను. ఇలా ప్రతియొక్క క్రైస్తవ యవ్వన కుమారుడు, యవ్వన కుమార్తె క్రీస్తుని ప్రతిఫలించేవారిగా లేవవలెను. ఆ పాఠశాల, కళాశాల మరియు ఉద్యోగము చేసే స్థలములలో దేవుని యొక్క ప్రసన్నత, ముఖ్యము ఆ స్థలమును నింపును. అప్పుడు దేవుడు కోరుకునే ఉజ్జీవము విద్యారంగములో వ్యాపించును.

సిలువలో యేసు మనకొరకు సంపాదించి ఇచ్చిన ఉచితమైన రక్షణను మరువకుండా పంచుకొనవలెను. మరవకుండా అందరు ఇవ్వవలెను. నీ కొరకు నీ రక్షకుడు మరణించి లేచి నేటికి సజీవుడై ఉన్నారు అనేదానిని ధృఢముగా చెప్పవలెను. నరకము యొక్క నిరంతర వాసిగా ఉండవలసిన మనల్ని, సిలువలో తన స్వంత రక్తమును చిందించి, మనల్ని రక్షించారు.



నాకు ప్రియమైన యవ్వనుడా, యవ్వన కుమార్తె,
సిలువ గొప్పతనము ఎప్పటికి మరువకు!
యేసు నీ కొరకు చిందించిన రక్తము యొక్క శక్తిని గ్రహించుటకు ఒక ఎప్పటికి తప్పిపోకు!
యేసయ్యా యొక్క శిష్యుడైన నీవు, ఎప్పటికి సిలువ నీడను వదిలి తొలగిపోకు!
అప్పుడు నీవు ఒక పౌలుగాను, పేతురుగాను మారి, యేసయ్యా కొరకు చివరివరకు సిలువను మోయుటకు సాధ్యపడును, ఇక లోకము, దాని కోరికలు సంతోషములు కాదు;
నీవు యేసయ్యా, నేను సిలువ అని ధృఢముగా నిలబడు!

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# కల నిజమైంది

దక్షిణ తమిళనాడులో జన్మించి, పలు ఇక్కట్లను ఎదుర్కొని కుటుంబములో మొదటి వైద్యురాలైన **DR. JIHANS** గారి యొక్క వైద్య విద్య యొక్క అనుభవములను అడిగి తెలుసుకుందామా?




### మీ యొక్క కుటుంబము, చిన్ననాటి ప్రాయము మరియు పాఠశాల చదువును గురించి చెప్పండి?

నా పేరు జీహాన్స్. నా యొక్క తండ్రిగారు ఒక ఇంజనీరు, అమ్మా ఇంట్లోనే ఉంటారు. తమ్ముడు ఇంజనీరింగ్ చదువుచున్నాడు. చిన్న వయస్సునుంచే వైద్యురాలవ్వవలెను అనేదే నా యొక్క లక్ష్యముగా ఉండినది. వైద్యము లేదంటే ఇంజనీరింగ్ చదువుదాము అనే తలంపు నాకు లేదు. వైద్యురాలవ్వవలెను అనేది ఒకే లక్ష్యముగా ఉండినది. నా యొక్క చిన్న వయస్సునుంచే అనగా 1వ తరగతి చదివేటప్పుడే, బైబిల్‌లో “I want to become a doctor” అని నాకు తెలిసిన ఆంగ్లములో వ్రాసియుంచి ప్రార్థించియున్నాను. చిన్న వయస్సునుంచే నాలో డాక్టరు కావలెనన్న కోరిక బలంగా ఉండినది. నా యొక్క కుటుంబములో ఒక్క డాక్టరు కూడా లేదు. అందువలన దానిని గురించి నాకు ఎటువంటి ఐడియా లేదు. నేనే నా కుటుంబములో మొదటి సంతతి డాక్టరుని. ఈ చదువు ఎలా ఉంటుంది అని ఎటువంటి ఐడియా లేదు. నా చిన్న వయస్సు నుంచి నా తండ్రిగారు మిక్కిలి ప్రేమతో పెంచారు. అందువలన చిన్న వయస్సులో బాగా కష్టమైన పరిస్థితులని నేను చూసినదే లేదు. కాని నా యొక్క తండ్రి చాలా శ్రమలను అనుభవించి తాను మమ్మల్ని పెంచారు.

### సరే... మిమ్మల్ని కష్టపడి కళాశాలకు పంపారు... మీ యొక్క కళాశాల చదువు ఎలా ఉండినది?

నేను 11వ తరగతి చదువుచున్నప్పుడు NEET వచ్చింది. ఇప్పుడు అందరికి NEET అంటే ఏమిటి అని అందరికి తెలుసును. కాని నేను చదువుచున్నప్పుడు NEET ప్రారంభించబడి 2వ సంవత్సరం; ఎలా చదవవలెను అని తెలియదు. మాకు ఎటువంటి ఐడియా లేదు. ఆ రోజులలో మా యొక్క స్టేట్ చూచుటకు ఏమి లేదు అని చెప్పారు.





అందువలన నేను నీట్ పరీక్ష కొరకు మాత్రము శ్రద్ధ వహించి చదివాను. శుక్రవారం వరకు పాఠశాల చదువులను చదివేదానిని. శని, ఆదివారం నీట్ పరీక్షకు వెళ్ళి దానికొరకు చదివేదానిని. నేను Average Studentగా ఉండినను దానిని చదివి ముగించుటకు పెద్ద సవాలుగానే ఉండినది. నీట్ పరీక్షకు ముగిసిన counselling ప్రారంభించబడినది. NEETలో basic మార్కులు చాలా కష్టముగా ఉండినది. అయినను కఠోరముగ చదివి పరీక్షవ్రాసి పాస్ అయ్యాను. వైద్యము చదవవలెనంటే ఎక్కువ ఆర్థికావసరతలు కలదు. పీజ్ కట్టుటకు అవసరమైన ధనమును మిక్కిలి శ్రమించి కట్టి నన్ను చదివించారు. అదిమాత్రమే కాకుండా దేవుడు దగ్గరగానే ఉండి అవసరతలను తీర్చి పీజు చెల్లించుటకు సహకరించారు. చదువుటకు సహకరించారు.

## ఒక విధంగా కళాశాల చదివేశారు... కళాశాల అనుభవములు చెప్పగలరా?

నేను 12వ తరగతి వరకు నా తల్లిదండ్రులను వదిలి ఎక్కడికి వెళ్ళినది లేదు. మొట్టమొదటి సారిగా ఇంటిని వదిలి, నేను తల్లిదండ్రులను వదిలి ఒంటరిగా వెళ్ళుట నా యొక్క మొదటి అనుభవం. మొదటి సంవత్సరం చదివేటప్పుడే ఎక్కువ సమస్యలు ఎదుర్కొన్నాను. అప్పుడు దీనిని వదిలివేద్దాం అని కూడా తలంచియున్నాను. మొదటి సంవత్సరం మిక్కిలి కష్టముగానే గడచినది. అన్ని క్రొత్తదిగా ఉండినది. ఎక్కువగా చదవవలెను, ఏమి చదవవలెను అని తెలియదు; మిక్కిలి కష్టముగానే ఉండినది.



## కళాశాల చదువుని దేవుడు ఆశీర్వదించారు... మీ యొక్క పరీక్ష రోజులను గురించి చెప్పండి?

రాత్రి పగలు అని చూడకుండా చదవవలెను. చివరి సమయములో అందరు కొంచెం కష్టపడెదరు. పరీక్ష సమయములో భోజనం చేసేదానికి మనస్సే రాదు. Practical రోజులలో మిక్కిలి కష్టముగా ఉండేది. పరీక్ష సమయములో మిక్కిలి భయముగా ఉండేది. భయములో చదివినది మరిచిపోయినట్లుగా ఉండేది. నిద్ర వచ్చేది, అయినను పరీక్షను తలంచేటప్పుడే నిద్రించుటకు సాధ్యపడదు.

పరీక్ష సమయములో 3 గంటల సమయము నిద్రించుటే ఎక్కువ. 4 గంటలకు నిద్ర లేవవలెను అని తలంచుకొని పడుకొనినను, తొందరగానే మెలకువ వచ్చును. వెంటనే కీర్తనలు గ్రంథం 34ను తీసుకొని చదివేటప్పుడు చాలా ఏడుపు కలిగేదిగా ఉండును. కాని చదివి ముగించినవెంటనే, మిక్కిలి సంతోషముగా ఉండును. దాని తరువాత నా యొక్క పాఠములను చదువుటకు ప్రారంభించేదానిని. చదివే రోజులలో చాలా కష్టములు వచ్చినను.

నా స్నేహితులు నాకు అన్నిటిలోను సహకారముగా ఉన్నారు. అందువలన అన్ని సమస్యలను నేను చక్కగా నెరవేర్చుటకు సాధ్యపడినది. ఇలాగే నా యొక్క కళాశాల జీవితము ఉండినది. కళాశాలలో 15 మొదలుకొని 20 క్రైస్తవ విద్యార్థినులు ఉండేవారము. మేము ప్రతి ఆదివారము ఉదయము 1 గంట సేపు బైబిల్ చదివి, ప్రార్థించుటకు అని ఒక fellowship కలిగియుండేవారము. అది మిమ్మల్ని ఇంకా బలపరచినది. దానిని తప్పకుండా మేము చేసేవాళ్ళము.

## పట్టభద్ర చదువు యొక్క చివరి రోజుల గురించి చెప్పండి?

నాకు రిజల్ట్ వచ్చిన క్షణము చాలా సంతోషముగా ఉండినది. పరీక్ష రాసేటప్పుడే ఒక పాఠము కొంచెం. ఉండినందువలన, నాకు ఆ పాఠమును గురించి మిక్కిలి కష్టముగానే ఉండినది. యేసయ్య మరల నేను ఆ కళాశాలకు వెళ్ళి చదువుటకు సాధ్యపడదు అని ప్రార్థించాను. ప్రభువు యొక్క కృపవలన అన్ని పాఠములలోను నేను పాస్ అయ్యాను. ఆ క్షణమును నేను ఎప్పటికి మరచిపోను. 5 సంవత్సరములు చదువుటకు పడిన కష్టములు అన్ని 1 నిమిషము నా కంటి ముందర కదిలింది. ఇందుకొరకే 5½ కష్టపడియున్నాను అనే దానిని తలంచి మిక్కిలి కష్టపడ్డాను చాలా సంతోషించాను. నా యొక్క చిన్ననాటి కల నెరవేరినదానిని తలంచి మిక్కిలి సంతోషించాను.



## మీ లాగ వైద్యము చదువుటకు సిద్ధముగా ఉన్న విద్యార్థులకు మీరు ఏమి సలహా ఇచ్చుచున్నారు?

Average Student, బలహీనత, మరియు భయముతో ఉండిన నేను చదువుటకు సాధ్యపడినట్లయితే, వైద్యము చదువవలెను అనే లక్ష్యముతో చదువుచున్న మీరు కూడా మీ యొక్క లక్ష్యమును పొందుటకు సాధ్యమవును. కష్టపడి కఠోరముగా చదవండి, మొదటగా దేవుని సన్నిధిలో వెళ్ళి ప్రార్థించండి. నాకు జ్ఞానమునిచ్చిన యేసు ఖచ్చితంగా మీకు కూడ అనుగ్రహించును. NEET వ్రాయుటకు సిద్ధపడుతూ ఉండవచ్చును, డాక్టరు విద్యను చదువుచుండవచ్చును. మీరు పరీక్షకు సిద్ధపడునప్పుడు దేనిని ఆలోచించకుండా మొత్తము శ్రద్ధతో చదవండి, ప్రార్థించండి. ప్రభువు మీ కొరకు సహాయముచెయ్యును. కఠినముగా శ్రద్ధతో ప్రార్థించి చదివేటప్పుడు పరీక్ష సమయములో ఏమి ప్రశ్న వచ్చును అనేదానిని యేసు మీకు నేర్పించి చదివించును.

**ప్రియమైన యవ్వనస్థులార, డాక్టర్ జిహాన్స్ గారియొక్క జీవితములో శ్రమయైన బాటలోను, బలహీనపరచబడిన సమయములోను ప్రభువు తోడుగ ఉండి బలపరచి నడిపించుచువచ్చారు. 5½ సంవత్సరములు అనుభవించిన కష్టములు మారి నేడు ఒక వైద్యురాలిగా ఉన్నారు ఏలయనగా, నిద్రనువదిలి కుటుంబమును వదిలిన పరిస్థితుల్లోను ప్రభువు తోడుగా ఉండి కార్యములను సిద్ధింపజేయునట్లైతే, నేడు మిమ్మల్ని కూడ నడిపించును అన్నదానిని మీరు విశ్వసించవలెను. ప్రార్థించి పనిచెయ్యండి! విజయము నిశ్చయము!**



# ఇది కాదు Trendu...! మోడల్ ప్రేమలో ఉంది

హలో ఫ్రెండ్స్ ఎలా ఉన్నారు. Life జాలిగ గడచిపోవుచున్నదా? ఇప్పుడు కొద్ది రోజులుగా ఒక విషయం ట్రెండుగా ఎక్కువగా పోవుచున్నది. నీ boy friend ఎలా ఉన్నాడు! నీ girl friend ఇలా ఉంది! ఇటువంటి ప్రశ్నలు ఎక్కువగా వ్యాపించుచున్నది. యవ్వనస్థుల మధ్యలో girl friend, boy friend కలిగియుండుట గౌరవప్రదంగా ఎంచబడుచున్నది. ఈ మాయమైన వలలో అనేక యవ్వనస్థులు చిక్కుకొనియున్నారు. క్రైస్తవ యవ్వనస్థులతో పాటు పలువురు ఈ కార్యమువలన ప్రభావితమయి తమ యొక్క చదువు, భవిష్యత్తు, ఉద్యోగ అవకాశములను కోల్పోవుచున్నారు. ఈ ప్రపంచములో మూడు విధములైన ప్రేమ ఉన్నది.

1) దైవీకమైన ప్రేమ: ఇది చెడ్డవారికి మంచివారికి మేలు చేసే ప్రేమ (AGAPE). దానిని మనము పరిశుద్ధ గ్రంథములో చూచుచున్నాము.

2) Give & Take Policy ప్రేమ చూపించినట్లయితే అందుకు ప్రతిఫలంగా ప్రేమ చూపించుట: ఇది లోక ప్రకారముగా మనుష్యులలో ఉండే ప్రేమ.

3) కపటమైన ప్రేమ: తమ యొక్క స్వంత లాభము కొరకు మాత్రము ప్రేమ చూపించుట. ఆ ప్రేమలో కుట్ర ఉంటుంది.

**నేడు యవ్వనస్థులు ఈ కపటమైన ప్రేమలో చిక్కుకొని తమ యొక్క జీవితమును కోల్పోవుచున్నారు. బదులుగా, దైవీక ప్రేమ మనలో కుమ్మరించబడునప్పుడు మనము క్రైస్తవ యవ్వనస్థులుగా మనల్ని బయలుపరచుటకు సాధ్యపడుతుంది. వ్యతిరేక లింగముతో మనము కలిగియుండే fantasy ప్రేమ అస్థిరమైనది. ఒకరి యొక్క ప్రేమ, మాటకారితనము, చర్యలవలన ఆకర్షించబడుచున్నారు. అది ఒక రకమైన ఇచ్ఛలో రూపొందించబడినది: జాగ్రత్త!**

నాకు ప్రియమైన దేవుని పిల్లలారా, "ప్రేమలో జాగ్రత్తగా ఉండు" అని తిమోతికి పౌలు వ్రాయుచున్నాడు. లేఖన పుస్తకములో దేవుని ద్వారా అభిషేకించబడిన సమ్సోను అనే ఒక యవ్వనస్థుడు, ఈ లోక ప్రేమను కోరి, అన్యజాతి అమ్మాయి వద్ద మైమరచి, అభిషేకమును కోల్పోయి, ఆఖరికి ప్రభువు ఆయన కొరకు కలిగియున్న ఉద్దేశమును పూర్తిగా నెరవేర్చకుండా ప్రాణమును కోల్పోయాడు. నాకు ప్రియమైన యవ్వన స్నేహితుల్లారా! మీరు ఎటువంటి ప్రేమ బంధకము చేత బంధించబడియున్నారు? ఈ యవ్వన ప్రాయములో మనకు ఎక్కువగా శోధన ఈ ప్రేమలోనే వచ్చుచున్నది. మనము సరైన ప్రేమను ఎంచుకొనునప్పుడు అది మంచి ఫలితమును మనకు అనుగ్రహించును. తప్పుడైన ప్రేమను ఎంచుకొనునప్పుడు బాధింపు కలుగుతుంది.

ఇంకా చెప్పాలి అంటే ఈ యవ్వన ప్రాయములో ప్రభువు మీద మీరు ఎక్కువగా ప్రేమ చూపించినట్లయితే లోక ప్రకారమైన స్నేహితులమధ్య వాతావరణం ఆరోగ్యము కలిగినదిగా ఉండును. మీ యొక్క అవసరతలను ప్రభువు తీర్చును. మీ ద్వారా ప్రేమించబడే తగిన తోడుని ఆయన అనుగ్రహించును. మీరు తలదూర్చినట్లయితే ప్రభువు ఆ విషయములో జోక్యం చేసుకోరు. మీ ప్రేమను పరిశోధించి చూడండి. ఎవరి మీద ఎటువంటి ప్రేమను కలిగియున్నారు.??

మీరు దేవుని యొక్క బిడ్డలుగా ఉండే పక్షములో తప్పుడైన స్నేహమును పరిశుద్ధాత్ముడు చూపించును. కాబట్టి ఫ్రెండ్స్ జాగ్రత్తగా ఉండండి. దైవీక ప్రేమ స్థిరమైనది; అది చివరి వరకు పరలోకమయిన నిత్య జీవమునకు తీసుకొని వెళ్లును. మీలో ఉండే దైవీక ప్రేమగా ఉండే పక్షములో మీరు మంచి చేసేవారిగా ఉండెదరు. లోకమునకు సాక్ష్యులుగా ఉండెదరు. క్రీస్తు ప్రేమను బయలుపరచేవారుగా ఉండెదరు. కాబట్టి ఆ దైవీక ప్రేమ కొరకు నేడు ప్రయాసపడండి. ప్రభువు మీతో కూడా ఉండునుగాక. నేటి నుంచి మీ యొక్క ట్రెండ్ దైవీక ప్రేమగా మారని.



# తొలగి పరుగెత్తు!!




అన్నా, నేను 11వ తరగతి చదువుచున్నాను. నేను చిన్ననాటినుంచే పాఠశాలలో అన్ని తరగతులలోను బాగా చదివేవాడిని. 10వ తరగతిలో 480కన్నా ఎక్కువ మార్కులను సాధించాను. 11వ తరగతిలో నాకు నచ్చిన Groupలో చేరి నేను బాగ చదివాను. నేను ఎవ్వరితోను ఎక్కువగా మాట్లాడను. చాలా shy type. కాని నా యొక్క నా తరగతి ఉపాధ్యాయురాలు నా వద్ద ఎక్కువగా మాట్లాడుతుంటారు. పాఠమును తప్పించి, నా యొక్క personal విషయములను గురించి మాట్లాడుతారు. కొన్ని సందర్భములలో నన్ను వారు తాకి మాట్లాడుచున్నారు. దగ్గరగా మెలుగుచున్నారు. తరగతిలో అందరు వెళ్ళిన తరువాత నా వద్ద ఏకాంతంగా మాట్లాడుచున్నారు. అప్పుడు దీనిని చూడు అని అశ్లీలమైన వీడియోలను చూపించుచున్నారు. నా మీద ఎక్కువ ప్రేమ ఉంటున్నట్లు Gift ఇచ్చుచున్నారు. నాకు ఇది సరిగ్గా తోచడం లేదు. కాబట్టి ఒంటరిగా మాట్లాడుటను నివారించుటవలన నా మీద కోపపడుచున్నారు. అనవసరంగా తిట్టుచున్నారు. తరగతిలో అందరి ముందు Insult చేస్తున్నారు. నాకు ఏమి చేసేది అని తెలియడంలేదు. ఈ సమస్యవలన నేను సరిగ్గా చదువుమీద శ్రద్ధ వహించలేక పోవుచున్నాను. ఎవ్వరివద్దను చెప్పుటకు సాధ్యపడలేదు... Help చెయ్యండి pls. - **రాజ్, ఆంధ్రా.**

ప్రియమైన తమ్ముడు రాజ్, మీ యొక్క సమస్య బాగ అర్థమవుచున్నది. తోటి విద్యార్థుల వలన సమస్య అంటే ఉపాధ్యాయులవద్ద పిర్యాదు చెయ్యవచ్చును, సహాయము అడగవచ్చును. కాని సహాయము చెయ్యవలసిన ఉపాధ్యాయురాలే తప్పుడైన ఉద్దేశముతో మెలుగుచున్నప్పుడు ఎవరి వద్ద వెళ్ళి సహాయము అడిగేది, ఫిర్యాదు చేయుట అని సంశయముతో నిలబడుట బాగ అర్థమవుచున్నది.

రాజ్, ఉపాధ్యాయురాలిగా ఉండినను హద్దును మీరుట తప్పు. అనాగరికముగా మాట్లాడుట, మెలుగుట ఒక ఉపాధ్యాయురాలికి సరైనది కాదు. కాబట్టి మీరు తొలగి నిలబడుట. పరుగెత్తి పోవుట మీకు మంచిది.

పాఠము, పద్ధతి, క్రమశిక్షణ నేర్పించి ఒక విద్యార్థిని ఒక రత్నముగా మార్చవలసిన ఉపాధ్యాయురాలు, ఒక విద్యార్థియొక్క జీవితమును నశింపజేయుట ఖండించవలసిన చర్య. రాజ్, మీరు ఆలోచనలోను మనసులో లోతుగ ఉంచుకొనవలసిన విషయము ఏమనగా, ఇది తప్పుడైన సంబంధం, ఆపవలసిన సంబంధం అనేదానిని మనస్సులో ఉంచుకొనవలెను. ఒక విద్యార్థిని తన యొక్క బిడ్డగా భావించి అతనిని ఉన్నతమునమునకు తీసుకొని వెళ్ళవలసిన ఉపాధ్యాయురాలు, అశ్లీలముగా మాట్లాడుట, మెలుగుట చాలా తప్పు. కాబట్టి మొదటగా దూరంగా నిలబడుట. తొలగి పరుగెత్తుట మీ యొక్క లక్ష్యముగా ఉండవలెను.

కాని నేటి మీడియాలలో ఇటువంటి తప్పుడైన సంబంధములను చూపించుటవలన Famous Actor's నటించుటవలన, ఇది సరైన సంబంధం, ఇందులో ఎటువంటి తప్పు లేదు; ఇది కూడా ఒక రకమైన ప్రేమ; మంచి సంబంధం అని చెప్పి, తప్పుడైన సంబంధమును అశుద్ధమైన సంబంధములను ఇదే సరైన సాంప్రదాయం అని ISI, AGMARK ముద్రమును వేయుచున్నారు. ఇటువంటి మీడియాలో తప్పుడైన అలవాట్లను సాంప్రదాయముగా చూపించుచున్నారు. కాబట్టి రాజ్, శ్రద్ధగా ఉండవలెను.

**ఒకవేళ ఈ తప్పుడైన సంబంధమును కొనసాగించినట్లయితే ఎటువంటి విపరీతము జరుగును?**

- ఈ అనవసరమైన మాట తరువాత తప్పుడైన చర్యకు తీసుకొని వెళ్ళును. అది ఆపదకరమైనది, విపరీతమైనది.
- మీ యొద్ద చదువు, భవిష్యత్తు కళ అన్ని శూన్యమై పోవును. తప్పుడైన సంబంధములో ఉండినవారు అని పాఠశాలకు తెలిసి School Management Dismiss చెయ్యవచ్చును.
- మీ నిమిత్తము మీకు, మీ కన్నవారికి ఒక పెద్ద అవమానము కలుగును.
- తప్పు చేశామే అని తప్పుడైన మనస్సాక్షి ప్రతిరోజు మిమ్మల్ని వేదనపరుస్తూనే ఉంటుంది.
- సమాజములో మీకుండే మంచి పేరును మీరే చెరిపివేసుకొనెదరు.
- అందువలన మానసికంగా సొమ్మసిల్లుట వచ్చి తరువాత మానసిక క్షోభ ఏర్పడి తప్పుడైన ఆత్మహత్య నిర్ణయము వైపు వెళ్ళుటకు అవకాశము కలదు.

**ఒకవేళ ఈ సంబంధమును తొలగించుకొనట్లయితే...**



- మీ యొక్క చదువులో మరలా శ్రద్ధవహించి శిఖరమునకు అధిరోహించవచ్చును.
- మిమ్మల్ని నమ్ముతుండే కన్నవారికి మీ ద్వారా గొప్పతనము, సంతోషము కలుగును.
- విద్యార్థుల మధ్యలో మీరు ఒక చక్కని పద్ధతికలిగిన విద్యార్థిగా ఉండవచ్చును.
- ఆ ఉపాధ్యాయురాలియొక్క ఆశకు లొంగిపోనందువలన మిమ్మల్ని వారు తప్పుపట్టవచ్చును. నిందించవచ్చును కూడా. కాని మీరు నిర్ణయములో స్థిరంగా ఉన్నప్పుడు. ఖచ్చితంగా మంచిది ఉండును. ఎప్పటికి పాపకరమైన చర్యకు తోడుగ వెళ్లకండి.

రాజ్, మీరు జీవితమును లేఖనములో యోసేపు అనే యవ్వనస్థుడు, ఒక స్త్రీ తప్పు చేయుటకు పిలిచినప్పుడు, అతడు ఆ స్త్రీని వదిలి పరుగెత్తి వెళ్ళిపోయాడు. తన యొక్క యవ్వన ప్రాయములో పరిశుద్ధముగా జీవించవలెను, పద్ధతిగా ఉండవలెను అనే లక్ష్యము అతని యొక్క హృదయములో ఉండినది. ఆ మహోన్నతమైన నిర్ణయము తరువాత అతనిని శిఖరమునకు తీసుకొనివెళ్ళినది.

కాబట్టి ఆలోచించి జాగ్రత్తగా ఉండండి! యేసయ్య మీకు సహాయము చేయును. మిమ్మల్ని పరిశుద్ధముగా, ఒక విజయము కలిగిన జీవిము జీవించుటకు సహాయము చేయును.

**తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి (యూదా 1:24). కాబట్టి భయపడకుండా మచ్చలేని జీవితమును జీవించుటకు ఆశపడండి! యేసు సహాయము చేయును!!**



# విడిపించు సిలువ

సిలువ అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువవేయబడియున్నాము. (గలతీయులకు 6:14)









పౌలు యేసయ్యకు వ్యతిరేకముగాను, క్రైస్తవులకు వ్యతిరేకముగాను లేచి యేసయ్యను ప్రకటించిన వారికి చెరసాలలో బంధించి వారిని చాలా శ్రమపరచి పరిశుద్ధసంఘమునకు మిక్కిలి ఉపద్రవమును ఇచ్చారు. యూద సాంప్రదాయము మీద మిక్కిలి భక్తి వైరాక్యము కలిగిన ఒక మనిషిగా ఉన్నారు. అపోస్తలులు 9వ అధ్యాయములో ప్రభువైన యేసు క్రీస్తు పౌలుకి ప్రత్యక్షముగా తనను బయలుపరచుచున్నారు. పౌలు యొక్క జీవితము మార్చబడుచున్నది. యేసు క్రీస్తే నిజమైన దేవుడు అని తెలుసుకొని ఆయనను తన జీవితములో స్వంత రక్షకునిగా అంగీకరించారు. దానికి తరువాత యేసయ్యతో జీవించే అనుభవమును పొందుకొనిన ఇతను తాను విస్తారమైన పరిశుద్ధ సంఘములను స్థాపించారు. సంఘము ఎలా ఉండవలెను? దేవునిలో ఎలా ఎదగవలెను అనేదానిని గురించి దేవుడు ఇతని ద్వారా అనేక పత్రికలను వ్రాసారు. యేసు క్రీస్తు యొక్క సిలువతో కూడిన జీవితమునే ఆయన జీవించుచుండెను. ఈయన వ్రాసిన పత్రికలను శ్రద్ధగా చదివేటప్పుడు బహిరంగముగానో భావసూచకముగానో ప్రతి పత్రికలోను యేసయ్య యొక్క సిలువను గురించి ఆయన వ్రాసియుండుటను మనము చూడగలము. ఆ సిలువ పాప ఘోరమును బయలుపరచుచున్నది.

ఒక దొంగ వలె 2 బంధిపోటు దొంగలకు మధ్యలో ఆకాశమునకు భూమికి మధ్యలో ఆ సిలువలో వ్రేలాడుచున్నారు. కీర్తనలు 33:16వ వాక్యములో చదువుచున్నట్లుగా ఆ దేవుడు మనిషిగా బయలుపరచబడి యేసు అనే పేరులో సిలువలో వ్రేలాడదీయబడుచున్నారు అని లేఖనము చెప్పుచున్నది.





ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము (యెషయా 66:) అని చెప్పిన శర్వశక్తిగల దేవుడు.

యెహోవావలననే నాకు సహాయము కలుగును ఆయన భూమ్యాకాశములను సృజించినవాడు. (కీర్తనలు 121:2).

నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు. (కీర్తనలు 147:4).



## ఆకాశమును భూమిని సృజించిన దేవుడు ఎందుకు ఆ సిలువలో వ్రేలాడవలెను? ఆయన ఏమి పాపము చేశారు?

ఆశీర్వాదమునకు వ్యతిరేకముగా కలహము చేసేవారు. హత్యలు దొంగతనములు చేసేవారు, సమాజాన్నికి కీడు చేసేవారు, అటువంటి కఠిణాత్మకమైన బంధిపోటుదొంగలకే, ఆ రోజులలో పరిపాలించిన రోమా ప్రభుత్వము సిలువ మరణము అనే కఠోరమైన మరణమును విధించుచుండెను. యేసు ఏమి పాపము చేశారు? ఏమి తప్పు చేశారు? ఎందుకు యేసు క్రీస్తు సిలువకు వెళ్ళవలెను? ఆయన యొక్క జీవితమును తీక్షణముగా గమనించి చూసినట్లయితే; యేసయ్యను అప్పగించిన ఇస్కరియోతు యూదా మూడున్నర సంవత్సరముల కాలము యేసయ్యతో ఉండినవాడు. యేసయ్య జీవితమును గురించి బాగా ఎరిగినవాడు. యేసు నిందారహితుడు, ఆయన వద్ద ఒక్క పాపము కూడా లేదు అటువంటి ఒకరిని అప్పగించేశాను అని అతడు ప్రలాపించుటను లేఖనము మనకు చెప్పుచున్నది (మత్తయి. 27:4). యేసు క్రీస్తుకి మరణశిక్ష విధించబడి రోమా గవర్నర్ పిలాతు పంపుచున్నారు. ఆయన విచారించి మరణ శిక్షణ విధించే స్థాయికి ఒక పాపము ఆయన వద్ద లేదు అని చెప్పుటను మనము చదువుచున్నాము (యోహాను 19:4).

శతాదిపతి యొక్క యుద్ధ వీరులు నిజముగానే ఈయన దేవుని యొక్క కుమారుడు, ఈయన ప్రత్యేకమైనవారు, పాపము చేయనివ్యక్తి, ఎటువంటి తప్పు చెయ్యని వ్యక్తి, దేవుని యొక్క కుమారుడు అని సాక్ష్యము చెప్పుచున్నారు. ఆయనను వ్యతిరేకించినవారో, ఈర్ష్యకలిగి నిందించినవారో, నేరుగానే యేసయ్యను చూచి యేసయ్య వద్ద పాపము కలదు అని చెప్పుటకు సాధ్యపడలేదు అటువంటి ఒక జీవితమును జీవించిన వారు యేసు.


ఇటువంటి నిందారహితమైన జీవితము జీవించిన యేసు క్రీస్తు మన యొక్క అక్రమముల నిమిత్తము గాయపరచబడి, మన యొక్క అతిక్రమముల నిమిత్తము హింసించబడ్డారు. మన యొక్క పాపములో ఆయనను సిలువకు తీసుకొని వెళ్ళినది. పాపము ఎంత భయంకరమైన అనేదానిని సిలువ మనకు తెలియజేయుచున్నది. నేడు మీరు ఒకవేళ పాపములో జీవించుచుండవచ్చును. మీ యొక్క మధ్యపాన అలవాటు, మత్తు అలవాటు, కన్నుల కోరిక, శరీరేచ్ఛ, గర్వము, వైరాక్యము, ఇతరులను గురించి చాడిలు చెప్పుట, అంతరంగ జీవితములో ఉండే పాపము. ఇలా ఏదో ఒక పాపమును మీరు సాధారణముగా తలంచుచుండవచ్చును. ఆ పాపము యొక్క భయంకరమే దైవ కుమారుని సిలువకు తీసుకొని వెళ్ళినది. పరిశుద్ధము గల దేవునిని సిలువలో వ్రేలాడదీసినది. మన యొక్క పాపముల నిమిత్తము ఆయన సిలువలో తనను తానే అప్పగించుకున్నారు (గలతీ. 1:4). మన యొక్క పాపమే ఆయన ఆ గోర శిలువ వద్దకు తీసుకొని వెళ్ళినది. మన యొక్క పాపము భయంకరమైనది. అది పరిశుద్ధతగల దేవుడినే ఒక పాపిగా సిలువలో వ్రేలాడదీసినది.

**ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె) నీవు యేసయ్యను యెరిగియుండి కూడ, ఆలయమునకు వెళ్ళియుండికూడ, యేసు నీ కొరకు మరణించియుండుటను యెరిగియుండి ఇంకా ఎన్ని రోజులు పాపము చేసి ఆయనను సిలువలో కొట్టి వేదనపరచుచున్నావు? ఇంకా ఎన్ని రోజులు పాపము చేత ఇబ్బందిపెట్టబోవుచున్నావు? నీవు సిలువ వైపుకు తిరుగునట్లుగా నీ పాపమును వదిలి మారుమనస్సు పొందుకొనునట్లు, ఒక పరిశుద్ధ జీవితమునకు నిన్ను అప్పగించుకొనునట్లుగా ప్రభువు నేడు నీతో మాట్లాడుచున్నాడు. సిలువలో వ్రేలాడు యేసయ్య వైపు చూడు! నేడే మారుమనస్సు పొంది యేసయ్యవద్ద పరుగెత్తి పో!**

# సిలువే నేను



లోకము అంతటా సిలువను గురించిన పటములను దేవాలయములోను, ఇండ్లలోను, ఆలయ గోపురములలోను చూడగలుగుచున్నాము. క్రైస్తవులు సిలువను తమ యొక్క మెడలో చిహ్నముగా తొడుగుకొనుట, కొందరు క్రైస్తవులు లెంట్ డేసులో మాత్రము సిలువను తమ యొక్క నుదుటి మీద ముద్రించుకొనుట అలవాటయి పోయియున్నది. ఇలా క్రైస్తవుల యొక్క జీవితము సిలువ అనేది ఒక చిహ్నముగా మాత్రమే ఉన్నది. కాని యేసు తనను వెంబడించి వచ్చే అందరిని చూచి చెప్పినదేమనగా, "ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23).



సిలువ అంటేనే శ్రమలు, ఉపద్రవములు, నిందలు, అవమానములు అని అనేకులు చెప్పెదరు. కాని ఇవన్ని క్రైస్తవ జీవితము యొక్క ఒక భాగము మాత్రమే అనే దానిని మీరు మరచిపోకూడదు. మీరు మోయవలసిన సిలువను క్రీస్తు వద్ద నుండి నేర్చుకొనవలెను. యేసు సిలువలో శ్రమలు అనుభవించినది మాత్రమే కాదు, తన ప్రేమను, క్షమాపణను, రక్తమును, రక్షణను బయలుపరచారు. తనను అవమానించి నిందించి కనికరములేకుండా హింసించిన వారికి కూడ, ఆయనకి కీడు చేసినవారికి యేసు కనికరం చూపించిన వారిని ప్రేమించి, సమస్తము సిలువలో సహించి, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి" (లూకా 23:34). వీటినే యేసు సిలువలో మనకు నేర్పించారు. సిలువ అనేది కేవలం శ్రమలు మాత్రమే కాదు, మిమ్మల్ని తృణీకరించి, అవమానించి నిందించేవారిని క్షమించి

వారి వద్ద ప్రేమ చూపవలెను అనేదే యేసయ్య యొక్క సిలువ యొక్క శ్రమలు మనకు బోధించుచున్నది.

మీరు ఇతరులను క్షమించవలెనంటే యేసయ్య వలె సమస్తము సహించుకొనుటకు అలవరచుకొనవలెను. "నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు." (గలతీ 2:20). ప్రతిరోజు మీరు క్రీస్తుతో కూడ సిలువలో కొట్టబడుచున్నప్పుడు ఈ భూమి మీద జీవించెదరు. అనగా మీ యొక్క పాత మనిషిని, మాంసమును దాని కోరికను, ఇచ్ఛను, ప్రపంచ కోరికలను విత్తే పగలు, విరోధములు, చేదులు, కోపములు, కలహములు, వైరాక్యములు విడిపోవుటలు వీటన్నిటిని ప్రతిరోజు పరిశుద్ధాత్మని తోడుతో సిలువలో అప్పగించుకొనవలెను. క్రీస్తు యేసు సంబంధులు శరీరమును వాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు (గలతీ 5:24). ఇలా ప్రతిరోజు మీరు సిలువలో కొట్టబడుటకు యేసయ్య వైపు చూచి మీ జీవితమును అప్పగించుకొనునప్పుడు, మీరు కుడ యేసయ్య వలె సమస్తమును సహించి ఇతరులయొద్ద ప్రేమ చూపించుటకు సాధ్యపడును.





మీ చుట్టు ఉండే ప్రజల వద్ద ప్రేమ చూపించకుండా, ఇతరులవద్ద కనికరము చూపించకుండా, క్షమించకుండా ఉండేటప్పుడు, యేసయ్యకు పాత్రులుగా ఉండుటకు సాధ్యపడదు. "తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపనివాడు నాకు పాత్రుడు కాడు." (మత్తయి. 10:38) అని యేసు అన్నారు. యేసయ్యను వెంబడించు ప్రతియొక్కరు ఆయన నడిచినట్లుగానే నడవవలెను అని కోరుచున్నారు. కాని నేడు అనేకులు సిలువ యొక్క చిహ్నమును ఉంచుకొని ఈ లోక ప్రజలవలె ఉన్నారే తప్ప యేసయ్య వలె లేరు. మీరు కూడ వారి వలె ఉండినట్లయితే యేసయ్యకు పాత్రులుగా ఉండనేరరు. కాబట్టి యేసయ్య మీకు చేసినట్లుగానే ఇతరులకు చెయ్యండి. అప్పుడు ఆయనకు మీరు పాత్రులుగా ఎంచబడెదరు.

నాకు ప్రియమైన యవ్వనస్థుడా, సిలువను గురించిన ఉపదేశము చెడిపోవుచున్నవారికి పిచ్చివారివలె ఉన్నది. రక్షించబడే మనకో అది దేవుని బలముగానున్నది (1 కొరింథీ 1:18) మీ జీవితములో ప్రతిరోజు సిలువను ప్రధానముగా చేసుకొని జీవించుటకు అలవరచుకొనండి. అప్పుడు మీరు నూతన బలమును పొందుకొనెదరు. సిలువ నాకు ముందర లోకము నాకు వెనుక అని పాడినట్లయితే చాలదు. ప్రతిరోజు యేసయ్య వలె సిలువను మోసుకొని ఆయన నడిచినట్లుగానే నడవవలెను.



# మరలా చిగురించిన అంజూరప్పు చెట్టు

## ప్రియమైన స్నేహితులకు యేసు క్రీస్తు నామములో శుభాకాంక్షలు !

ఇశ్రాయేలు రూపొందిన చరిత్రను గురించి గడచిన నెలలో మనము తెలుసుకొన్నాము. ఈ నెలలో కూడా ఇశ్రాయేలు దేశము రూపొందిన చరిత్రను గురించి తెలుసుకుందాం.

ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో బహుగా ఫలించి అభివృద్ధి చెందారు ప్రభువు వీరిని ఆశీర్వదించారు. యేసేపును యెరుగని వేరొక రాజు ఇశ్రాయేలీయులను మిక్కిలి హింసించారు. ఈ సమయములో తమ యొక్క సొంత ప్రజలను రక్షించవలెను అనుటకొరకు ఇశ్రాయేలీయులనుండి ఒక రక్షకుడిని ప్రభువు లేపారు ఆయనే మోషే.

ఆ రోజుల్లో ప్రభువు అబ్రాహాముతో నిబంధన చేసి, ఐగుప్తు నది మొదలుకొని యూఫ్రటీసు నదివరకు , కేనీయులు, కనిజ్జీయులు, కద్మోనీయులు, హిత్తీయులు పెరిజ్జీయులు, రెఫాయీయులు, అమోరీయులు కనీనీయులు, గిర్గాషీయులును, యెబూసీయులలు ఉండే ఈ దేశమును నీ సంతానమునకిచ్చెదను అనెను (ఆది. 15:18-20). ఇవి ప్రభువు అబ్రాహాముకు వాగ్దానము చేసిన దేశములు.

మరియు యెహోవా యిట్లనెను నేను ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమ్మును కష్టపెట్టువారినిబట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దుఃఖములు నాకు తెలిసే యున్నవి. కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును, ఆ దేశములోనుండి విశాలమైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు హిత్తీయులకు అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివాసస్థానమై, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకును దిగివచ్చియున్నాను. (నిర్గమ 3:7,8) ఇవి మోషేవద్ద ప్రభువు మాట్లాడిన వాక్యములు.

ఐగుప్తు నుంచి విడుదల పొందుకొని ఇశ్రాయేలీయులు విడిపించబడ్డారు. ఇందుకు ప్రభువు మోషేను

ఉపయోగించారు. 'బాహుబలముచేత యెహోవా దాసగృహమైన ఐగుప్తులోనుండి మనలను బయటికి రప్పించెను' (నిర్గమ 13:14).

ప్రభువు యొక్క దాసుడైన మోషే మరణించిన తరువాత, ప్రభువు మోషే పరిచారకుడైన నూను కుమారుడైన యెహోషువను చూచి: నా దాసుడైన మోషే మరణించాడు. ఇప్పుడు మీరు ఈ ప్రజలు అందరు లేచి, ఈ యొర్దానును దాటి, ఇశ్రాయేలు సంతతివారికి నేను ఇచ్చే దేశమునకు వెళ్ళండి. నేను మోషే చెప్పినట్లుగా మీ కాలు మోపు ప్రతి స్థలమును మీకు అనుగ్రహించియున్నాను. అరణ్యము ఈ లెబనోను మొదలుకొని యూఫ్రటీసు నదియైన పెద్ద నదివరకు హిత్తీయుల దేశము అన్ని, సూర్యుడు అస్తమించే దిక్కైన పెద్ద సముద్రమువరకు మీ హద్దులుగా ఉండును. (యెహోషువ 1:1-4) ఇది ప్రభువు వాగ్దానము చేసిన కనాను దేశము.

మోషే తరువాత ప్రభువు యెహోషువ ద్వారా ఇశ్రాయేలీయులను కనాను దేశమునకు తీసుకొని వెళ్ళారు ఇదే ఇశ్రాయేలు దేశమయినది. యెహోషువ ద్వారా ఇశ్రాయేలు దేశము 12 గోత్రీకులకు విభజించి ఇవ్వబడినది.

యెహోషువ తరువాత న్యాయాధిపతుల కాలము ఉండినది దానికి తరువాత సమూయేలు అనే ప్రవక్తను ప్రభువు లేపారు. దానికి తరువాత సౌలు అనే రాజును ప్రజలు ఎన్నుకొన్నారు. ప్రభువు సౌలు త్రోసివేసి తరువాత దావీదు అనే తన యిష్టానుసారుడైన ఒక రాజును ఎన్నుకొన్నారు.

దావీదు యెరూషలేమును హస్తగతం చేసుకొని ఇశ్రాయేలు యొక్క రాజధానిగా మార్చారు. ఇదే ఇశ్రాయేలు అనే దేశము రూపొందించబడిన చరిత్ర.





హెబ్రోనులో అతడు (దావీదు) యూదా వారందరిమీద ఏడు సంవత్సరములు ఆరు మాసములు, యెరూషలేములో ఇశ్రాయేలు యూదాల వారందరిమీద ముప్పదిమూడు సంవత్సరములు పరిపాలన చేసెను. (2 సమూ. 5:5) వ్యక్తిగతంగా ఒక మనిషి

(అబ్రాహామును) దేవుడు ఎన్నుకొని అతనిని ఆశీర్వదించి ఇశ్రాయేలు అనే తెగగా మార్చి ఇశ్రాయేలు అనే దేశముగా రూపొందుటకు సాధ్యపరచునట్లయితే, మిమ్మల్ని ఆశీర్వదించి అభివృద్ధి చేయుట నిశ్చయము మీరు ఇశ్రాయేలీయులుగా ఉండెదరు ఏలయనగా ప్రభువు నిశ్చయముగా మిమ్మల్ని ఆశీర్వదించి పెంపొందింపజేయును.

**మీ తండ్రియైన అబ్రాహాము సంగతి ఆలోచించుడి మిమ్మును కనిన శారాను ఆలోచించుడి అతను ఒంటరియైయుండగా నేను అతని పిలిచితిని అతనిని ఆశీర్వదించ్చి అతనిని పెక్కుమందియగునట్లు చేసితిని (యెషయా 51:2)**

మరలా రాబోవు నెల కలుసుకుందాం. అంతవరకు దేవుని కృప మీ అందరితో ఉండునుగాక.

# సంచలన వార్తలు!

Hi friends...! అందరు ఎలా ఉన్నారు? సంచలన వార్తలు అనే ఈ శీర్షిక ద్వారా మరలా మిమ్మల్ని కలుసుకొనుటలో నాకు మిక్కిలి సంతోషం.

సరే రండి friends... మనము శీర్షికలోనికి వెళ్లాము? Wait wait. దానికి ముందుగా సంతోషకరమైన శుభవార్తతో ఈ శీర్షికను ప్రారంభించెదమా? ఈ నెల ఒక పండుగయైన నెల. ఏమి guess చెయ్యండి? మన యేసయ్య పునరుత్థానుడైనదానిని జరుపుకొనబోవుచున్నాము కదా అది కూడా ఒక పండుగే కదా? మనకొరకే జన్మించి మనకొరకే మరణించి సజీవునిగా లేచి ఇలా మనకొరకు ఇలా సమస్తము చేసి యున్న ఒక దేవుడు మనకు కలిగియుండుట ఎంత గొప్ప భాగ్యం! మనము జీవము గల దేవునిని ఆరాధించుచున్నాము అని చెప్పేటప్పుడే ఎంత గొప్పగా ఉన్నది friends. So మీ అందరికి ఈస్టర్ దిన శుభాకాంక్షలు.

మన కొరకు సజీవుడైన లేచిన మన యేసయ్య ఆయన సజీవునిగా ఉన్నాడు. అనే దానిని నిరూపించుటకు నేడు అనేక అద్భుతములను చేయుచున్నాడు దీనినే మనము ప్రతి శీర్షికలోను చూచుచున్నాము.

సరే రండి ఇప్పుడు శీర్షికలోనికి వెళ్లాము.

క్రీ.పూ.9వ శతాబ్దంలో మిక్కిలి ప్రసిద్ధిగాంచిన ప్రవక్తగా వెలుగొందినవారు ఏలీయా. ఈయన యొక్క పేరు యొక్క అర్థం 'యావే నా దేవుడు' అనబడును. ఈయన పేరు యొక్క అర్థం ఈయనకు ఎంత చక్కగా ఉన్నది అనే దానిని మనము చూచే సంఘటన నుంచి తెలుసుకుందాం. ఒక సారి దేవుడు ఏలీయా వద్ద, ఇశ్రాయేలు దేశమును పరిపాలించుచున్న రాజును చూచి ఈ దేశములో మూడు సంవత్సరములు వర్షింపదు అని చెప్పమన్నారు. ఈ క్షామమునుంచి తప్పించుకొనుటకు దేవుడు ఏలీయాను కెరీతు వాగుదగ్గర దాగియుండమన్నారు. మూడు సంవత్సరములు వర్షము



కురవలేదు అంటే ఆ దేశములో క్షామము తీవ్రము ఉండును కదా? కాని దేవుడు ఏలియాకు non-veg భోజనము అనుగ్రహించారు. ఈ ఆహారమును కాకోలము ద్వారా దేవుడు ఏలీయాకు ఇచ్చిందే మిక్కిలి ఆశ్చర్యము. కాకోలము యొక్క చేతినుంచి మనము ఏదీ తీసుకొనుటకు సాధ్యపడదు. కాని అటువంటి కాకోలముల ద్వారా దేవుడు పలు రోజులు ప్రతిరోజు రెండు పూటలా ఏలీయాకు రొట్టె మాంసము ఇచ్చారు.

**ఇటువంటి అద్భుతము ఏలీయాకు మాత్రమే జరుగుతుందా? ఈ కాలములో దేవుడు ఇటువంటి అద్భుతములను చేయునా? అనే మన యొక్క ప్రశ్నకు, అవునండి ఇప్పుడు కూడ మన దేవుడు ఇటువంటి అద్భుతములను చేయుటకు శక్తిమంతునిగా ఉన్నారు అని ధృఢముగా చెప్పే స్థాయికి ఇంగ్లాండు నుంచి ఒక సంచలన వార్త మనకు లభించియున్నది.**

ఒక పేద కుటుంబము మిక్కిలి పేదరికములో పోరాడుచున్నది. అక్కడున్న చిన్న పిల్లలు తినుటకు ఏమి లేకుండా ఆకలితో ఉన్నారు. అప్పుడు ఆ తల్లి, ఏలీయాను ప్రభువు ఎలా పోషించారు అనే దానిని పిల్లలకు చెప్పి విశ్వాసమును పెంపొందించారు. రాత్రిలో మంచు వర్షము కురిసినందువలన, ఆ తల్లిగారు కిటికీ తలుపులను మూసివేసి పిల్లలను ఆకలితో పండుకొనబెట్టెదరు. ఒక బిడ్డ లేచి అమ్మా నాకు ఒక సందేహం, కిటికీ మూసియున్నందువల్లన ప్రభువు పంపే కాకోలము ఎలా ఇంటిలోనికి వచ్చును? ప్రభువు రొట్టె మాంసము ఇచ్చి పంపినట్లయితే మనకు లభించదు, కాకోలము వచ్చునట్లు తలుపుని తెరవండి అన్నారు. ఆ తల్లిగారు తన బిడ్డ యొక్క విశ్వాసమునకు ఆశ్చర్యపడి కిటికీలను తెరచి ఉంచారు. అక్కడ ఇంటికి బయట వర్షము చేత దాగుకొని యుండిన ఆ నగర మేయర్ ఇక్కడ సంభాషణను వినుచుండెను. వెంటనే ఆయన పరుగెత్తి పోయి చాలా ఆహార పదార్థములను తీసుకొని వచ్చి కిటికీ గుండా ఎక్కి వేసేసి వెళ్ళిపోయారు. తొప్ అనే శబ్దము వినిన పిల్లలు పరుగెత్తిపోయి ఆహార పార్శలును తీసుకున్నారు. మిక్కిలి ఆనందముతో ప్రభువుకు కృతజ్ఞత చెల్లించారు. ఏమండి ఇక్కడ కాకోలము వచ్చి వేస్తుంది అని చూసినప్పుడు మేయర్ వచ్చి వేస్తున్నారు అని చెప్తున్నారా? ఇందులో ఆశ్చర్యకరమైన వార్త ఏమి ఆ మేయరును ఆయన స్నేహితులు ప్రేమతో 'కాకి' అని పిలుస్తారంటా.

## దేవుని పిల్లలారా!

**మీరు కూడ కాకోలములను ఎదురుచూచుచున్నారా? ఎదురుచూచుట మాత్రము కాదు ఆ పిల్లల వలె విశ్వాసము కలిగినవారిగా ఉండవలెను. కాబట్టి మీ విశ్వాస కిటికీలను మొదటగా తెరచి ఉంచండి. ఎవరికి తెలుసును ఒక వేళ దేవుడు మనల్ని కుడ కాకిగా ఉపయోగించవచ్చును కదా? So be ready friends. తరువాతి శీర్షికలో కలుసుకుందాం.**




# Seeds of Revival
# ఉజ్జీవపు విత్తనములు!





డేవిడ్ బ్రైనార్డ్, 1718వ సంవత్సరం ఏప్రిల్ నెల 20వ తేదీ అమెరికా ఖండములో (Connecticut) అనే స్థలములో గల హాడం (Haddam) అనే ఊరిలో జన్మించారు. వాళ్ళ తల్లిదండ్రులకు 9 మంది పిల్లలు. ఈయన యొక్క 9వ వయస్సులో తండ్రిగారు, 14వ వయస్సులో తల్లిగారు మరణించారు. కాబట్టి చిన్న వయస్సు మొదలుకొని సొమ్మసిల్లుతోను మరణ భయం నిండినవానిగాను ఉన్నారు. అందువలన చిన్న వయస్సులోనే సంతోషమును ఆటలమీద ఆసక్తిని కోల్పోయి. చెడు అలవాట్లకు సంతోషమునిచ్చును అని అందులో పాల్గొని, తప్పుడు తలంపుతో బాధించబడ్డారు.

అటువంటి పరిస్థితిల్లోను ఒక ఆదివారం ఉదయం దేవుని యొక్క కోపాగ్ని రగిలి మండిన తలంపు ఆయన యొక్క హృదయములో కలిగినప్పుడు, ఒక రోజు మొత్తము ఉపవసించి ప్రార్థించినప్పుడు పాప తలంపు కలిగి, తన పాపములను ఒప్పుకొని ప్రార్థించారు. దేవుడు పాపమును క్షమించి ఆయన యొక్క ఒక దీర్ఘకాల సమాధానం కలిగినది. తన యొక్క 21వ వయస్సులో ఏల్ కళాశాలకు (Yale College) వెళ్ళి చదువుటకు ప్రారంభించారు. అక్కడ ఆయన వ్యాధిగ్రస్థుడైనందువలన, చదువును మధ్యలోనే ఆపివేశారు. 1742వ సంవత్సరం ఎబినేజర్ బెంబర్టైన్ అనే వ్యక్తి. రెడ్ ఇండియన్స్ మధ్యలో మిషనరీ పరిచర్య చెయ్యవలసిన ఆవశ్యకతను సవాళ్ళుగా ప్రసంగించినప్పుడు, ఆహ్వానమును గ్రహించి రాళ్ళు రప్పలు గల అడవి మనుష్యుల మధ్యలోనికి వెళ్ళుటకును. ప్రపంచములో సమస్త వసతులను వదిలి వెళ్ళుటకును, మరణమే వచ్చినను దేవుని రాజ్యమును నిర్మించుటకు ఎక్కడికైనను వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నాను అని తనను అప్పగించుకొని ప్రార్థించారు. తన యొక్క ఆహ్వానమును నిర్ధారించుకొనిన డేవిడ్, స్కాట్ లాండులో గల మిషనరీ సంస్థ రెడ్ ఇండియన్స్ మధ్యలో





మిషనరీలను పంపుటను తెలుసుకొని అందులో చేరారు.
న్యూయార్కులో హెలానామీక్ అనే స్థలములో బసచేసి భాషలను నేర్చుకున్నారు. జాన్ సర్జంట్ ద్వారా పరిచర్యకొరకైన పలు విషయములను బాగ నేర్చుకొన్నారు. ఇండియన్లు నివసించు హెలనామీక్ అనే స్థలములో పరిచర్యను ప్రారంభించారు.
వేకువజామున లేచి ప్రార్థనలోను, ధ్యానములోను ఎక్కువ సమయముండిన తరువాత అక్కడ గల ఇండియన్లకు సువార్తను ప్రకటించేవారు. ఈయన యొక్క పరిచర్య మార్గము మిక్కిలి కఠిణముగ నిండినదిగా ఉండినది. నేలలో కొన్ని చెట్టుపలకలను పేర్చి దాని మీద కొంచెం ఎండుగడ్డి వేసి దానిని అతని యొక్క పడుకగా చేసుకొన్నారు. రాళ్ళు రప్పలు గల మార్గములో తొట్రపడకుండా నడచి వెళ్ళి సువార్తను ప్రసంగించారు. పలు సమస్యలను ఎదుర్కొన్నారు. రొట్టె కొనవలెనంటే 15 మైలు నడువవలెను అందువలన రెడ్ ఇండియన్స్ భుజించే భోజనమును తినుటకు ప్రారంభించారు. సువార్తను ఎక్కడైతే ప్రసంగించారో అక్కడంతా ప్రజలు హృదయములో గుచ్చబడినవారిగా మారుమనస్సు పొంది. క్రీస్తుని అంగీకరించారు. చిన్నారులు కూడ ఈయన యొక్క సందేశము వలన ముట్టబడ్డారు. కొందరు తెల్లవాళ్ళు, ఇతడు పిచ్చివాడు ఏమి చేయుచున్నాడు అని చూచుటకు వచ్చారు ఇతని సందేశమువలన ముట్టబడినవారు. ఒకే వారములో 25 మంది ప్రభువు కొరకు లేచి ధైర్యముగా సాక్ష్యము చెప్పారు.
1745వ సంవత్సరం క్రాస్ విక్స్ (Crosswicks) అనే స్థలములో ఉజ్జీవము కలిగినది. ఒకటిన్నర సంవత్సరములో 150 ప్రజలు విశ్వాసములో ఎదిగారు. ఈయన వెళ్ళే స్థలములో పరిశుద్ధ సంఘములను నిర్మించారు.
అంగ్లేయులకు వ్యతిరేకముగా పనిచేసి, ఇండియన్ల మధ్యలో ఆందోళనలు ఏర్పరచుచున్నాడు అని చెప్పి ఆయనను శిక్షించుటకు ప్రభుత్వ అధికారులు ప్రయాసపడ్డారు. ఏదీ కూడ ఆయనను అపాయము కలిగించలేదు.



1746వ సంవత్సరము సెప్టెంబరు నెలలో ఆయనకు కఠోరమైన దగ్గు, జ్వరము కలిగినది, శరీరములో ఎక్కువ నొప్పి ఏర్పడినప్పుడు, నడిచి వెళ్ళి ఇండియన్లకు ప్రసంగం చేశారు. లేచి నడుచుటకో, వ్రాయుటకో చదువుటకో కుదరని పరిస్థితిలో ఉండినను. ఆత్మలో ఉత్సాహము కలిగినవానిగానే ఉండేవారు. ఆయనకు జ్వరము ముదిరి బ్రతుకుట కఠిణం అని వైద్యులు చెప్పినను, దానిని గురించి కొంచెం చింతించకుండా ఎల్లప్పుడు సంతోషముతోను, ఉత్సాహముతోను ఉన్నారు. 5 సంవత్సరములు మిషనరీ పరిచర్య చేసి 19 వారములు శ్రమమలలో ఉండిన ఆయన, 1749వ సంవత్సరము అక్టోబరు నెల 9వ తేదీ తన యొక్క 29వ వయస్సులో మరణించారు.

**ప్రియమైన యవ్వనస్థులారా! యవ్వన ప్రాయములోనే అస్వస్థత, మరియు ఉపద్రవములను చూసి సొమ్మసిల్లిపోకుండా దేవుడు పిలిచిన ఆహ్వానమునకు చెవియొగ్గి, రెడ్ ఇండియన్స్ గురించిన ఆత్మ భారము చేత వసతులు లేని స్థలమునకు ఒక ఉజ్జీవపు విత్తనముగా మరణించారు. నేడు మీరు ఎలా? మీకు మన దేశ ప్రజలను గురించిన భారం ఉన్నదా? ప్రభువు యొక్క హృదయ భారమును ఎరిగి ఆయన కొరకు ధృఢసంకల్పముతో లేచి పనిచేయుటకు సిద్ధమా??**

# అంతరిక్ష నాయకుడు



ప్రియమైన యవ్వనస్థులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! మనలో ఇవ్వబడిన ప్రతియొక్క నిమిషమును మనము ఎలా వినియోగించుచున్నాము అనే దాంట్లోనే మన యొక్క భవిష్యత్తు నిర్మించబడుతుంది. వర్తమానకాలంలో బద్ధకస్తునిగా ఉండినట్లయితే భవిష్యత్తులో మిక్కిలి శ్రమపడవలసిన పరిస్థితి కలుగును. కాబట్టి వర్తమానకాలంలో మనము కఠోరముగా శ్రమించినట్లయితే, విజయమును భవిష్యత్తులో బహుమతిగా పొందుకొనెదము. అలా తన యొక్క కాలమును సద్వినియోగము చేసుకొని విజయమును చూసిన విజయవంతుని యొక్క జీవితము మీ కొరకు...

తమిళనాడులో గల కన్యాకుమారి జిల్లాకు దగ్గరలో ఉండే ఒక కుగ్రామములో జన్మించినవారు V.నారాయణన్. ఇతనితో జన్మించినవారు 5 మంది. కుటుంబములో మొదటి కుమారునిగా జన్మించిన ఈయన, చిన్న వయస్సునుంచే చదువు మీద ఎక్కువ శ్రద్ధ కలిగియున్నారు. ప్రభుత్వ పాఠశాలలో తన యొక్క చదువును ప్రారంభించి, తరువాత ప్రభుత్వ సహకారము పొందుకొను పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ శ్రేణి విద్యార్థిగా ఉత్తీర్ణుడయ్యి, ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో డిప్లొమా ముగించారు. ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణుడయినందువలన, ISROలో ఉద్యోగము చేసే అవకాశము లభించినది. తన యొక్క 20వ వయస్సులో ఇస్రోలో టెక్నీషియనుగా తన యొక్క ప్రయాణమును ప్రారంభించారు. ఉద్యోగములో ఉండేటప్పుడే తన యొక్క ఉద్యోగమునకు అవసరమైన పై చదువులను చదివి, ఏరో స్పేస్ ఇంజనీరింగ్ లో Ph.D (Aerospace Engineering) పట్టాను పుచ్చుకొన్నారు. ఇస్రోలో V.నారాయణన్ పూర్తి శ్రద్ధతో, పూర్తి దీక్షతో ఉద్యోగమును చేశారు.


ఈయన ఇస్రోలో వచ్చేదానికి ముందు 2 సంవత్సరములు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగము చేస్తూనే తన యొక్క తమ్ముడిని ఇంజనీరింగ్ చదివించి కుటుంబమును చూసుకున్నారు. తరువాత ఇస్రోలో కలిసి తన యొక్క లక్ష్యముకొరకు కఠోరముగా శ్రమించారు. రాకెట్ ప్రయోగించడంలో చరిత్ర సృష్టించవలెను అనేదే ఇతని యొక్క ఉద్దేశముగా ఉండినది. ఒక్కొక్క మెట్టుగా తన యొక్క పదవినుంచి ఎదుగుతూ వచ్చిన నారాయణన్ ప్రస్తుతం ఇస్రో నాయకునిగా నియమించబడ్డారు. ఈయన కఠోరముగా శ్రమించినందువలన ఐఐటి గోరక్పూరులో వెండి పథకం, ఇండియా అంతరిక్ష సంఘములో స్వర్ణపథకం వంటి పలురకాలైన బహుమతులను పొందుకొన్నారు.





రాకెట్ ప్రయోగించడంలో చరిత్ర సృష్టించవలెను అన్నదే అతనియొక్క ఉద్దేశముగా ఉండినది.

ఒక్కొక్క మెట్టుగా తన యొక్క పదవినుంచి ఎదుగుతూ వచ్చిన నారాయణన్ ప్రస్తుతం ఇస్రో నాయకునిగా నియమించబడ్డారు.



చిన్నవయస్సులో చదువుటకు సరైన వెలుతురు లేకుండా నూనే దీపపు వెలుతురులో చదివి, నేడు ప్రపంచమునకు వెలుగునిచ్చే వ్యక్తిగా శ్రీ. నారాయణన్ ఎదిగియున్నారు. ఎన్ని సార్లు గురితప్పిపోయే సంఘటనలు సంభవించినను వాటిని ఎదుర్కొని నేడు తమిళనాడుని మాత్రము కాదు ప్రపంచమునే తిరిగి చూచునట్లు చేసియున్నారు. దీనిని చదివే స్నేహితుల్లారా! మీ యొక్క లక్ష్యము నెరవేర్చుటకు నేడే ప్రారంభించండి. కాలం తగ్గించినట్లయితే విజయము ఇంకొకరిని వరించును. విజయమును మీరు పొందుకొనుట, బహుమతిగా ఇతరులకు ఇచ్చుట మీ యొక్క చేతిలోనే ఉన్నది.

యేసు విడిపించుచున్నాడు JESUS REDEEMS MINISTRIES

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**



# నేను ఒక ప్రార్థన వీరుడిని

**నా ప్రియమైన యవ్వన పిల్లలారా!**

ప్రభువైన యేసయ్య యొక్క పేరులో మిమ్మల్ని అభినందించుచున్నాను. నేను ఒక ప్రార్థన వీరుడిని అనే శీర్షికలో గడచిన నెల జెకర్యా యొక్క విన్నప ప్రార్థన ద్వారా కలిగిన ఆశీర్వాదమును గురించి గడచిన శీర్షికలో తెలుసుకున్నాము.

ఈ నెల...

## కన్నీటి ప్రార్థన!

ఎఫ్రాయిము అనే కొండ ప్రదేశములో రామతయి అనే ఒక అందమైన గ్రామములో హెచ్చించబడుచూ వచ్చెను ఎల్కానా కుటుంబం. ఎల్కానా అనగా దేవుని యొక్క పాలన అని అర్థం. ఇతనికి హన్నా, పెనిన్నా అనే ఇద్దరు భార్యలు ఉండేవారు. హన్నాకు పిల్లలు లేరు. పెన్నినాకు పదిమంది పిల్లలు ఉండేవారు (1 సమూ. 1:2,8) అని లేఖనము చెప్పుచున్నది. అలాగే 10వ వాక్యము చూచుచున్నప్పుడు ఆమె వెళ్ళి, దుఃఖాక్రాంతురాలై, మిక్కిలి ఏడ్చుచు'... (1 సమూయే 1:10) అని ఈ లేఖన భాగము ప్రారంభమగుచున్నది.

### తరువాత ఎవరు? ఎందుకొరకు ఏడ్చారు? ఏ పరిస్థితిలో ఏడ్చారు? వారి యొక్క ప్రార్థన ఆలకించబడినదా?

ఎఫ్రాయిము కొండ ప్రాంతములలో గల షిలోహుకు, తన ఇద్దరు భార్యలను, పిల్లలను తీసుకొని వెళ్ళి, అక్కడ ప్రభువు బలి అర్పించుటను అలవాటుగా కలిగియున్న ఎల్కానా. షిలోహు అనబడేదానికి విశ్రాంతి తీసుకొను స్థలము అని అర్థం. కొంచెం విశ్రాంతి తీసుకొని ప్రభువు మ్రొక్కుకొనుటకు ప్రభువు యొక్క ఆలయమునకు వెళ్ళు సమయములోను, పెనిన్నా (1 సమూయేలు. 1:6) హన్నాకు సంతానము లేని లోపాన్ని ఎత్తిచూపి, ఆమె దుఃఖపడునట్లు, ఆమెను మిక్కిలి దుఃఖపరచి, మనస్సునిగాయపరచును.



హన్నా, పెనిన్నా గాయపరచు మాటలను తట్టుకొనలేకుండా. మనస్సువిరిగి, తినకుండా ఏడ్చుచుండెను. ఎల్కానా తన భార్యను ద్వేషించలేదు. ఆమెని ఎక్కువగా ప్రేమించి, రెట్టించిన భాగమును ఇచ్చేవాడు. ఎందుకు ఏడ్చుచున్నావు? ఎందుకు మనోవిచారమూ కలిగియున్నావు? అని విచారించి ఓదార్చినను హన్నా యొక్క మనస్సు ఆదరణ పొందుకొనలేదు. ఎన్నో సార్లు ఈ షిలోహుకు వచ్చి వెళ్ళాను. ఈ సారి ప్రభువు యొక్క హస్తమునుంచి ఒక అద్భుతమును పొందుకొనకుండా ఊరికి వెనుతిరగకూడదు

అనే వైరాక్యముతో, సైన్యములకధిపతివగు ప్రభువా (హెబ్రీ భాషలో యెహోవా సబయోత) నాకు ఒక మగ కుమారుని అనుగ్రహించుము అని, తన హృదయములో భారములను సైన్యములకధిపతియగు ప్రభువు సన్నిధికి వెళ్ళి బహు కన్నీటితో ప్రార్థించెను.

దూరమునుంచి ఆలయపు ప్రధాన గురు ఏలీ, హన్నాను చూసి, మధ్యపానము త్రాగి, దేవుని భయము లేకుండా చాలా సమయము ఆలయమునందు, ప్రలాపించుచున్నది; అని తలంచి, హన్నా యొక్క పరిస్థితిని గ్రహించకుండా, త్రాగుబోతువి అని చెప్పకనే చెప్పి (1 సమూయేలు 1:14) అని తిట్టారు. మత గురు అనే పరిస్థితిలోను ఏలీ ద్వారా హన్నాను అర్థం చేసుకొనుటకు సాధ్యపడలేదు. 40 సంవత్సరములు ఇశ్రాయేలును న్యాయము విచారించిన ఒక అనుభవం కలిగిన న్యాయాధిపతి అనే పరిస్థితిలోను హన్నాను అర్థం చేసుకొనుటకు సాధ్యపడలేదు. పక్కనే ఉండే పెనిన్నాకూడ అర్థం చేసుకొనలేదు. కాని సైన్యములకధిపతియగు ప్రభువు ! మనుష్యులు చూచునట్లు చూసే వ్యక్తి కాదు. హన్నా యొక్క హృదయ వేదనలను చూశారు. కోరికను చూశారు. తన పాదముల వద్ద ఆమె చిందించిన కన్నీరుని చూశారు. హన్నా యొక్క ప్రార్థనను విని, సమూయేలు అనే ఒక మగ కుమారుని ప్రభువు ఆమెకి అనుగ్రహించారు. నేటివరకు సమూయేలు, మాట్లాడుచున్నారు, ప్రసంగించబడుచున్నారు.



హన్నా యొక్క ప్రార్థనను విని, ప్రభువు అనుగ్రహించిన 17వ సంతతిలో వచ్చిన సమూయేలు,

1. లేవీయునిగా 2. యాజకునిగా 3. ప్రధాన యాజకునిగా 4. మహా ప్రధాన యాజకునిగా 5. ప్రవక్తగా 6. ప్రవక్తలయొక్క నాయకునిగా 7. న్యాయాధిపతిగా, రాజులను రూపొందించువానిగా పలు విధములుగా తన పరిచర్యను నెరవేర్చుటకు ప్రభువు కృపను అనుగ్రహించారు. తన ప్రేమ ప్రియమైన పిల్లలారా! ఇతరుల ద్వారా అవమానించబడిన పరిస్థితిలో ఉన్నారా? సంవత్సరములు గడచి కన్నీరు కార్చుచున్నారా? సైన్యములకధిపతియగు యెహోవాను చూడండి. హన్నా యొక్క కన్నీటిని చూచినవారు మీకు కూడ ఒక పెద్ద అద్భుతమును చెయ్యును. ప్రభువు మిమల్ని కూడ అలాగే ఆశీర్వదించును. ఆమెన్.



# ప్రార్థించే హస్తముతో

ఏప్రిల్ 2025

## కరువు పరిస్థితి

కరువు నివారణలో 51.9% కరువు నిష్పత్తితో ఇండియాలో మిక్కిలి పేద రాష్ట్రములైన బీహార్ కలదు. మిక్కిలి వెనుకబడిన రాష్ట్రముగా బీహార్ ఉన్నది. తరువాత ఝూర్ఖండ్, దానికి తరువాత ఉత్తర ప్రదేశం మరియు మధ్యప్రదేశం కలదు. వీటికి తరువాత స్థానమును మేఘాలయ పొందియున్నది. ఇంకా ఉత్తర ప్రదేశం మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రములు 3 మరియు 4వ స్థానములను పొందియున్నది. ఈ పరిస్థితిలో గోవాలో కరువు వేగముగా తగ్గుచున్నట్లుగాను అదే విధంగా జమ్ము కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్ మరియు రాజస్థాన్ రాష్ట్రములలోను కరువు తగ్గుచున్నది అని నివేదికలు తెలియజేయుచున్నది. ఇండియాలోనే కేరళలో మొత్తం జనసాంధ్రతలో 0.71% మంది ప్రజలు మాత్రమే కరువు రేఖకు దిగువున జీవించుచున్నారు. గోవాలో 3.76%, సిక్కింలో 3.82%, తమిళనాడులో 4.89% మరియు పంజాబులో 5.59% కరువు ఉంటున్నది.

### ప్రార్థన విన్నపము!

1. ఇండియాలో ఉండే కరువు స్థితి పూర్తిగ నివారించబడుటకు ప్రార్థించుదాం.
2. ఇండియాలో వెనుకబడిన రాష్ట్రమైన బీహారులో ఉండే కరువు నిమిత్తము ప్రజలు బాధించబడుట పూర్తిగా మారి, వారు అశీర్వదించబడుటకు ప్రార్థించుదాం.
3. అత్యవసర వస్తువులైన బియ్యము మరియు గోధుమ తగ్గిన పరిస్థితికి కొరత లేకుండా దొరుకుటకు ప్రార్థించుదాం.
4. ఇండియా ప్రభుత్వం దీనికి తగిన ప్రయత్నములను తీసుకొనుటకు పరిశుద్ధాత్ముడు నాయకులతో కలుగజేసుకొనునట్లు ప్రార్థించుదాం.

## యుక్తవయస్సు గర్భం

యుక్త వయస్సు గర్భం ఇండియాలో నలుగురు అమ్మాయిలలో ఒకరికి 18 సంవత్సరములకు ముందు వివాహము చేసుకొన్నవారిగాను, 15 మొదలుకొని 19 వయస్సు వరకు అమ్మాయిలలో 7.8 శాతం మంది గర్భముగా లేదా తల్లిగా ఉన్నారు అని జాతీయ కుటుంబ పరిశోధన నివేదికలు తెలియజేయబడియున్నది. తమిళనాడులో గడచిన 5 సంవత్సరములలో గర్భవతియైన వివాహమయిన అమ్మాయిల సంఖ్య గణనీయంగా తగ్గించబడియున్నది. గడచిన 2019-20లో, 11,772గా ఉండిన యుక్త వయస్సు గర్భవతుల యొక్క సంఖ్య, 2023-24వ సంవత్సరములో 14,360 గా హెచ్చించబడియున్నది అని సామాజిక పర్యావరణశాఖ నివేదికలో తెలియజేసియున్నది. అనగా, యుక్త వయస్సులో గర్భమవుట 20% హెచ్చించబడియున్నది. ఇంకా గడచిన సంవత్సరం గర్భవతులైన మొత్తం సంఖ్యలో 1.5% మంది యుక్త వయస్సు అమ్మాయిలు అని లెక్కించబడియున్నది.

### ప్రార్థన విన్నపము!

1. యుక్తవయస్సులో గర్భవతులయ్యే యవ్వన సంతతికి అవగాహన కలుగునట్లు ప్రార్థించుదాం.
2. కోరికలను ప్రేరేపించి ఆత్మలు బంధించబడునట్లు, యుక్తవయస్సు వారికి భవిష్యత్తును గురించిన భయం కలుగునట్లు ప్రార్థించుదాం.
3. యవ్వన ప్రాయములో ప్రభువు తెలుసుకొనునట్లును, వారికి ప్రభువును గురించిన భయం కలుగునట్లును ప్రార్థించుదాం.
4. ప్రేమ అనే మోజులో చిక్కుకొని యుక్తవయస్సులో శీలమును పోగొట్టుకొని తమ జీవితమును పాడుచేసుకొనుచున్న యవ్వన సమాజము ప్రభువు వైపు తిరుగునట్లు ప్రార్థించుదాం.





## వ్యవసాయ రంగం

ఇండియాలో 11.8 కోట్ల మంది రైతులు ఉన్నారు. ఇండియాలో 18 కోట్ల హెక్టారు వ్యవసాయ భూమి ఉన్నది. ప్రపంచ స్థాయిలో ఆహారము ఉత్పత్తిలో ఇండియా 4వ స్థానములో ఉన్నది. సంవత్సరమునకు 341 మిలియన్ టన్ ఆహారము ఉత్పత్తి చెయ్యబడుచున్నది. గోధుమ, బియ్యం మరియు చెఱకు ఉత్పత్తిలో ప్రపంచ స్థాయిలో ఇండియా 2వ స్థానములో కలదు. ఇండియాలో 64 కోట్లమంది ప్రజలు వ్యవసాయము మరియు వ్యవసాయాధారిత వృత్తిలో ఉన్నారు. అందులో 80% మంది వ్యవసాయమునకు చెందినవారు. గడచిన కొద్ది సంవత్సరములలో 2.20 లక్షల వ్యవసాయులు అప్పుల సమస్య, కరువు మరియు పలురకాలైన పరిస్థితులలో ఆత్మహత్య చేసుకొనుచున్నారు. ప్రతి సంవత్సరం 74 మిలియన్ టన్నుల ఆహారము వృధా అవుచున్నది. ఇందువలన ఆహారపు కరువు కలిగే అవకాశము కలదు.

### ప్రార్థన విన్నపము!

1. ఇండియాలో గల 11.8 కోట్లమంది రైతులు రక్షించబడునట్లును, జీవనాధారం ఆశీర్వదించబడునట్లును ప్రార్థించుదాం.
2. రైతులకు సంక్షేమం కలిగించు ప్రణాళికలను ప్రభుత్వం తీసుకొనివచ్చునట్లు ప్రార్థించుదాం.
3. సాగు నేలలు కాపాడబడునట్లును, పంటలు మంచి దిగుబడిని ఇచ్చుటకును ప్రార్థించుదాం.
4. ఆత్మహత్యలను ప్రేరేపించే ఆత్మలు మన దేశమును వదిలి పూర్తిగా నిర్మూలించబడునట్లు ప్రార్థించుదాం.



## రక్షణ శాఖ

ఇండియాలో 13,765 రక్షణశాఖ కార్యాలయాలు కలవు. 20 లక్షలమంది అధికారులు ఉద్యోగముచేస్తున్నారు. 2,15,504 మహిళా అధికారులు ఉన్నారు. ఇందులో తమిళనాడులో 98,078 మంది పురుషులు ఉన్నారు, 76,599 మంది మహిళా రక్షణ సిబ్బంది అని 13,35,042 సిపాయిలు ఉద్యోగముచేయుచున్నారు. తమిళనాడులో మాత్రం 1312 కార్యాలయములు కలవు. తమిళనాడులో 9365 పోస్టులు భర్తీచేయబడకుండా ఉన్నవి.

### ప్రార్థన విన్నపము!

1. ఇండియాలో గల 21 లక్షల రక్షణశాఖ అధికారులు భద్రతకొరకు ప్రార్థించుదాం.
2. అన్ని రక్షణ శాఖ సిబ్బంది అధికారులు నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయుటకు ప్రార్థించుదాం.
3. సిపాయిల మధ్యలో ఉండే మానసిక ఒత్తిడులు అదృశ్యమగునట్లు, పనిభారం తగ్గునట్లును, ఖాళీ పోస్టులు భర్తీచెయ్యబడునట్లును ప్రార్థించుదాం.
4. రక్షణశాఖ అధికారులు రక్షించబడునట్లు, రక్షణశాఖలో ఉజ్జీవము కలుగునట్లు ప్రార్థించుదాం.

